15-07-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 03 | సంచిక : 52 | పేజీలు : 8 | వెల : 5

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



- రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు
- మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నాడు
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యింది
- కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదు
- ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

# బెల్ట్ షాపులు తప్ప.. రేషన్ షాపులు తెరవలేదు

**జయభేరి, నల్గొండ, జులై 14 :**

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.34.20 కోట్ల విలువైన పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత

...మిగతాది 2 లో

# ఆదాయం ఉన్నా.. గోరంత ఖర్చు పెట్టడానికి ఇబ్బందా..?

నాకు రక్తం బలి కావాలి

నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను



**జయభేరి, హైదరాబాద్, జూలై 14:**

రాబోయే రోజుల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తాయని, మహమ్మారి వెంటాడుతుందని.. భక్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రంగం (భవిష్యవాణి) కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పాటి పండలు బాగా పండుతాయని చెప్పారు. నా రూపాన్ని పెట్టడానికి అడ్డుపడుతున్నారు. త్వరలో రక్తం కక్కుకొని చచ్చిపోతారు అని హెచ్చరించారు.'నా ప్రజలందరూ సంతోషంగా బోనాలు చేశారు. ప్రతి ఏడాది ఏదో ఒకటి మాత్రం తక్కువ చేస్తున్నారు. ఎన్నిసార్లు కోరినా నా కోరిక మాత్రం మీరు నెరవేర్చడం లేదు. తల్లి దండ్రులు లేని పిల్లలను ఆదరించడం లేదు. కొండంతా వరాలు తెచ్చినా నాకు గోరంత కూడా ఖర్చు పెట్టడం లేదు. అయినా నేనెప్పుడూ కోపం చూపించండం లేదు. నా బిడ్డలైన మిమ్మల్ని శాంతంగా కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నాను. కానీ కాలం తీరిందంటే ఎవరైనా వెళ్లాల్సిందే, అందులో నా పాత్ర కూడా ఉంటుందని తెలుసుకోండి. ఈ ఏడాదిలో నాకు

...మిగతాది 2 లో

# ఫైబర్ నెట్‌ను మళ్లీ గాడిన పెడదాం



- రాజకీయ అవసరాల కోసం ఎఫ్ఎస్ఎల్ గత ప్రభుత్వం నాశనం చేసింది
- వైసీపీ నిర్వాకంతో ఐదేళ్లలో 8.70 లక్షల నుంచి 4.50 లక్షలకు పడిపోయిన కనెక్షన్లు
- ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి నిధుల దుర్వినియోగం
- కొత్త విధానాలు అమలు చేసి.. కనెక్షన్లు పెంచుకోవాలి
- ఏపి స్టేట్ ఫైబర్ నెట్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి ఆమోదం తెలిపిన సీఎం


**జయభేరి, అమరావతి, జూలై 14:**

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా 201419 మధ్య తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును గత ప్రభుత్వ సర్వనాశనం చేసిందని... దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం సచివాలయంలో అధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని...దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బ తిందని సిఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెక్షన్‌లు ఉండగా... వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని సిఎం గుర్తు చేశారు.

**దొడ్డిదారిన వైసీపీ కార్యకర్తలకు కొలువులు:**

"నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం... 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం...కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు

...మిగతాది 2 లో



# కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది

- తెలంగాణ జాగృతి దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదు
- కాంగ్రెస్ పెద్దలు కవితకు అండగా నిలువడం దారుణం
- కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
- సిఐ గోవింద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిసిపికి
- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు

**జయభేరి, హైదరాబాద్, జూలై 14 :**

ప్రభుత్వ పెద్దలపై తీన్మార్ మల్లన్న విమర్శలు చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సిన కాంగ్రెస్ నేతలు కవితకు మద్దతు తెలిపి తననే విమర్శించడం సిగ్గుచేటని

...మిగతాది 2 లో

# భావ ప్రకటనా స్వేచ్ఛపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- పౌరులు ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ పాటించాలి

**జయభేరి, న్యూ డిల్లీ జూలై 14 :**

భావ ప్రకటనా స్వేచ్ఛపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని సూచించింది. సోషల్ మీడియాలో పెరుగుతున్న విభజన ధోరణులను నియంత్రించాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి. తమ వ్యాఖ్యలతో సంయమనం పాటించాలి. సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. అందువల్ల ప్రజలే స్వయంగా బాధ్యత తీసుకోవడం చాలా ముఖ్యం.



సోషల్ మీడియా, సమాజంలో ఉద్రిక్తతలను వ్యాప్తి చేసే ఇతర వేదికలపై ఏమీ చెప్పొద్దు'

...మిగతాది 2 లో

# కేంద్రం వెంటనే చొరవచూపాలి

- కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ

**జయభేరి, హైదరాబాద్ :**

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. కృష్ణాపై తెలంగాణలో

...మిగతాది 2 లో



# త్వరలో భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఆధారి ఇంటర్‌నెట్ సేవలు

**జయభేరి, న్యూ డిల్లీ జూలై 14 :**

వలు 100 కంటే ఎక్కువ దేశాల్లో అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. లైవ్ స్కై వ్యూతో ఎక్కడైనా సేవలు పని చేయనున్నాయి. దాంతో భారత్‌లో అత్యంత మారుమూల ప్రాంతాల్లోనూ ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులోకి రానున్నది. INSPACE (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్) భారతదేశంలో ఐదు సంవత్సరాల పాటు వాణిజ్య కార్యకలాపాల కోసం స్టార్‌లింక్‌కు ఆమోదం తెలిపింది. 2030 జులై 7 వరకు చెల్లుబాటు కానున్నది.కంపెనీ జెన్ 1 ఉపగ్రహాల ద్వారా సేవలను అందించనున్న భారత్‌లో శాటిలైట్ ఇంటర్‌నెట్ సేవలు అందించేందుకు అనుమతి పొందిన మూడో కంపెనీగా స్టార్‌లింక్

...మిగతాది 2 లో



# గాంధీజీ బాటను నేటి యువత ఎంచుకోవాలి

- గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్
- ప్రపంచంలోనే అతి ఎత్తైన గాంధీజీ విగ్రహం నెలకొల్పడం సీఎం రేవంత్ రెడ్డి ఆశయం.. మంత్రి సీతక్క
- గాంధీజీ త్యాగాలను యావత్ ప్రపంచానికి తెలపడమే గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట లక్ష్యం... చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి..
- రాష్ట్ర యూత్ అధ్యక్షులు కాలసాని సంజయ్ రెడ్డి.. ఆధ్వర్యంలో గాంధీజి విజ్ఞాన సదస్సు..,.
- 1500 గాంధీ విగ్రహాల ప్రదర్శన 100 చరక నూలు ప్రదర్శన..
- గాంధీభవన్లో అంగరంగ వైభవంగా 50 సంవత్సరాల వేడుకలు




**జయభేరి, హైదరాబాద్, జులై 14 :**

మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలు ఆలోచనలు ఆయన చూపిన బాట ప్రపంచ దేశాలకు మార్గదర్శకమని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ పేర్కొన్నారు, గాంధీజీ చరిత్రను ఎవరు చెరిపేస్తే చెరగని చరిత్ర అని, నేటి యువత, గాంధీజీ. మార్గాన్ని అనుసరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి,సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ చీఫ్ విప్ రాంచందర్ నాయక్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్ ప్రకాశం హాలులో జరిగిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిస్టాన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి సారథ్యంలో, తెలంగాణ యూత్ అధ్యక్షులు కాలసానిసంజయ్ రెడ్డి, రాష్ట్ర యువజన మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కు మహాత్ముని చెరక అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ చీఫ్ విప్ అద్దంకి దయాకర్, చీప్ వీఫ్ రామచంద్ర నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిలు, హాజరయ్యారు వీరితోపాటు అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూప తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గున్న రాజేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మంత్రులు ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు, సదస్సులో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సైన్స్ ఫెయిర్ ను, గాంధీజి గ్యాలరీ ని.నేతన్నల చేరకాలను, సందర్శించారు.

గాంధీ ఫ్యామిలీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 2500 గాంధీజీ విగ్రహ స్టాల్ ను సందర్శించారు ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షు డు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం, అని పేర్కొన్నారు. గాంధీజీ చరిత్రను తిరగరాసే ప్రయత్నం చేస్తున్నారని ఇది భారతదేశ సమాజానికి మంచిది కాదని ఎప్పటికైనా గాంధీజీ మార్గమే శరణ్యం అన్నారు. గాంధీజీ బాటను నేటి యువత ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూళ్ల ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కూచిపూడి, నృత్యాలు ఎందరో ఆకట్టుకున్నాయి, చిన్నారులు చేసిన మల్కా ప్రదర్శన ఆహుతులను ఎంతో అలరించింది.

**ఆకట్టుకున్న స్టాల్స్ ప్రదర్శన..**

విజ్ఞాన సదస్సుకు వెళ్లె క్రమంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలు, సేంద్రీయ వ్యవసాయ పద్దతిలో పండించిన ఆహారపు ధాన్యం, కూరగాయలు, ఎలక్ట్రికల్ వాహనాలు, బ్లూబెర్రీ, టేకు, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు, చిరు ధాన్యాలతో తయారు చేసిన తిను బండరాలు, స్వీట్లు అందరిని ఆకర్షించాయి. వీటితో పాటు ఇంట్లో పండించుకునే సేంద్రీయ కూరగాయాల విత్తనాలు, ప్రకృతి వ్యవసాయంలో పండించిన పసుపు, పెసర్లు, పల్లిలు, అల్లం వంటివి విజ్ఞాన కేంద్రాన్ని వీక్షించేందుకు వచ్చిన ప్రజలు కొనుగోలు చేశారు. ఎద్దు గానుగ నూనె తయారీ విధానాన్ని అందరు ఆశ్చర్యంగా చూశారు.

అంశాలపై విద్యార్థులు నిర్వహించిన సైన్స్ స్పేర్, వివిధ దేశాల కరెన్సీ, గాంధీ విగ్రహాలు, చరక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. దాదాపు 1,50 మంది విద్యార్థులు చరకతో చేనేత నులు వాలకడం, కార్యక్రమం, సభా ప్రాంగణానికి వన్నె తెచ్చింది, తెలంగాణ రాష్ట్రం తో పాటు జాతీయ స్థాయిలో సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతుల సేవలను గుర్తించి, వందలాదిమంది రైతులకు, ఘన సన్మానం చేసి, తో,సత్కరించారు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఏర్పాటుచేసిన కార్యక్రమం పట్ల యావత్ సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి రైతులతో పాటు 2500 మందికి పైగా సందర్శకులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతు సంక్షేమ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల,ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్ పావని రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ మెరుగు మధు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కాలసాని , సంజయ్ రెడ్డి, రాష్ట్ర యువజన మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కన్వీనర్ గాంధారి ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడిపూడి రాజు రాష్ట్ర కార్యదర్శి ఎర్రమల రామచందర్ రెడ్డి ప్రచార కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజీద్ ఖాన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముద్దం రవితేజ రెడ్డి యువనేత సాయిచంద్ సంతోష్ రెడ్డి శ్రీకాంత్ రాజ కుమార్ నరేష్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కమిషన్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీల కి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్,MRR కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. NOC రావడంతో జోనల్ కమిషన్ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు మహేష్ గౌడ్, రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెలుమ రెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు

- వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్



**జయభేరి, ములుగు, జూలై 14 :**

నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు అని వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన ములుగు లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సహకారం అవుతుందని, ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయినవారు త్వరితగతిన ఇండ్లను నిర్మించుకోవాలని ప్రతి నెల మొదటి సోమవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరుగుతుందని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, మొదటి విడత వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని ఇంకా రాని వారికి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సారథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరి మోగిస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేజ్ ప్రెసిడెంట్ కొండు నరసింహులు, లకడబోయిన ముత్యాలు, చాకలి రాజు, కాముని కంతల రాములు , లకడబోయిన కనకయ్య, తూర్పుంటి రాజు, లకడబోయిన నర్సింలు, సెక్రెటరీ శోభ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శుభం హోటల్ పై అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

- మున్సిపల్ అధ్యక్షుడు కవేరి శ్రీధర్
- గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సమస్యలపై అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాకు పిర్యాదు



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ లోని పలు సమస్యలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ భాజపా అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా కు పిర్యాదు చేసారు. మున్సిపాలిటీ పరిధి కండ్లకోయ జాతీయ రహదారిపై ఉన్న శుభం హోటల్ పై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణం గురుంచి మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదులు అందిన పలు దినపత్రికలో కథనాలు వచ్చిన నిర్మాణ పనులు మాత్రం యథేచ్చగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు నిర్మాణ పనులను అడ్డుకోకపోవడం పై స్థానికంగా అనేక అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణం వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా నష్టం జరుగుతుంది. దీనిపై జిల్లా అధికారులు దృష్టి పెట్టి అక్రమ నిర్మాణాన్ని తొలగించి నిర్మాణ దాడులపై చర్యలు తీసుకోకాలని కోరుతున్నాము. అలాగే 14వ వార్డులో వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరి ట్యాంక్ క్రింది భాగంలోని సిమెంట్ పెచ్చులు కింద పడిపోతున్నాయి. ఈ నీటి ట్యాంక్ అనుకోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉండటంతో పెచ్చులు చిన్న పిల్లలు, స్థానికుల పై పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి ట్యాంక్ మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు జత్వాల కృష్ణ, చింతలపూడి రామారావు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో 6 నుండి 10 వరకు సీట్లు భర్తీ

**జయభేరి, నందవరం:**

మండల పరిధిలో కేజీబీవీ స్కూల్ నందు 6 నుండి 10 వరకు సీట్లు భర్తీ కావడం జరిగిందని ప్రిన్సిపల్ శైలజ తెలిపారు.సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.ఆరవ తరగతి ప్రవేశం కొరకు ప్రభుత్వం కేటాయించిన సీట్లు మరియు 7,8,9,10 తరగతులలో ఉన్న ఖాళీలు భర్తీ అయినట్లు ఆమె తెలిపారు.స్కూల్లో విద్యార్థులను చేర్పించుకోవాలని ఎవరు ఒత్తిడి చేసే ప్రయత్నం చేయరాదని సూచించారు.కేజీబీవీలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపు నందు 16 సీట్లు ఖాళీలు ఉన్నట్లు ఆమె చెప్పారు. చేరాలి అనుకున్నా విద్యార్థులు స్కూలు సందర్శించి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు.



## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల ఆగ్రహం

- వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా మొద్దునిద్ర వీడని రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు
- రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది
- మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా రేవంత్ సర్కార్ మొద్దునిద్ర వీడడం లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో,గురుకుల పాఠశాలలో,హాస్టల్స్ నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది అని అన్నారు.ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం అని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థను నీరు గారుస్తున్నారు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 60మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆయన కోరారు.. రాష్ట్రంలో సంక్షేమ రంగం మొత్తం కూడా భ్రష్టు పట్టిపోయిందని విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో ఉన్నటువంటి గురుకుల, ఆశ్రమ , వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలలు మరియు అన్ని రకాల విద్యాసంస్థలలో కనీస పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచారంగా తయారైందని ఆయన అన్నారు.గతంలో జరిగినటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో మరల విద్యా సంవత్సరం ప్రారంభం కావడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు కనీసం ఆశ్రమ పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించకపోవడంతో ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని ఆయన ఆరోపించారు.

# చిన్ననాటి స్నేహితునికి అంతిమ వీడ్కోలు..!




- కీ.శే. గాజుల భాస్కర్ యొక్క ముగిసిన పదవ దినకర్మ
- పదవ రోజు దినకర్మతో పూర్తిగా తన చిన్ననాటి స్నేహితునికి వీడ్కోలు పలికిన 92 - 93 సంవత్సరం 10వ తరగతి చదివిన తోటి స్నేహితులు, సన్నిహితులు
- కదారి శ్రీనివాస్, జయభేరి ప్రతినిధి

**జయభేరి, శాలిగౌరారం :**

స్నేహం మరువలేనిది స్నేహం కొలువ లేనిది. ప్రాణం ఉన్నంతవరకు స్నేహం ఎన్నడూ విడిపోలేనిది. ఇది అక్షర సత్యం. చరిత్రలో ఎంతోమంది పుడుతుంటారు వెళ్లిపోతూ ఉంటారు. కానీ గుర్తుండిపోయేది కొందరే... అలా తాను లేకున్నా తన స్నేహితుల ఆలోచనల్లో అంతర్ మనసులో చిరస్థాయిగా నిలిచిన గాజుల భాస్కర్ అకాల మరణం చెంది ఆ కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచేత్తిపోయారు. ఈ సందర్భంగా ఇటుకులపాడు స్వగృహంలో 92 93 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు ఆయనకు ఘన నివాళులు అర్పించి ఆర్థికంగా చేయూతను అందించారు. ఈ సందర్భంగా తనతో చదువుకున్న విద్యార్థులు.. గరిగంటి ప్రభాకర్, కొమ్ము కోటేష్, లక్ష్మి ప్రసాద్, పూసోజు వీరాచారి,శాంతమ్మ పెరమండ్ల వీరయ్య, కదారి శ్రీనివాస్, (జయభేరి ప్రతినిధి) వేముల పాపయ్య, పోలేపాక సుదర్శన్, తాటిపాముల శోభన్ బాబు, దేవరకొండ వెంకన్న (పోలీస్), గోపాసి సుధాకర్, గోపాసి జయవర్ధన్, మాదారం సైదులు, సంద సురేష్, రేకల సైదులు, రేఖల వెంకటేష్, గాజుల శంబయ్య, సంద వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక యూత్ ఆధ్వర్యంలో దాదాపు 15 మంది గాజుల భాస్కర్ అకాల మరణానికి చింతిస్తూ వారిని ఆర్థికంగా ఆదుకొనడానికి తమ వంతు సహాయ సహకారాన్ని అందించారు. నిజానికి తమతో చదువుకోకపోయినా తోటి స్నేహితుని కోల్పోయిన బాధలో వారందరూ ఆ బాధను పంచుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకున్నారు.











## రామాలయ నిర్మాణానికి విరాళాలు సేకరణ

- ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన కె కె నాయుడు

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ గొరుసువాని పాలెంలో నిర్మాణం జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళల సేకరణలో భాగంగా ఉత్తరాంధ్ర బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూంద్రపు కృష్ణం నాయుడు ఆలయానికి ఐదువేల నూట పదహారులు తను వంతు సహాయంగా విరాళం అందజేశారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళం మొత్తాన్ని అందజేశారు ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు పరవాడ వైస్ ఎంపీపీ బుస అప్పలరాజు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గొరుసు అప్పలరాజు, గొరుసు వెంకీ నాయుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డుపై భారీ కెడ్స్ లను ఏర్పాటు చేసిన ఏఎంసీ చైర్మన్



**జయభేరి, తుర్కపల్లి, జూలై 14 :**

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో రోడ్డుపై రద్దీగా వాహనాలు వస్తుండడంతో రోడ్డు దాటి స్కూల్ పిల్లలు వెళ్లడానికి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి సహకారంతో రోడ్డుపై భారీ కెడ్స్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వెలిదే కనకరాజు, జల్తార్ లక్ష్మణ్, చాడ కరుణాకర్ రెడ్డి ,పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పెన్షనర్స్ భవన నిర్మాణ నిధికి విరాళం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పడమటి శాంత కుమారి తన భర్త కీర్తిశేషులు మహమ్మద్ ఖైరాత్ హుస్సేన్ పుట్టినరోజు సందర్బంగా వారి జ్ఞాపకార్థం పెన్షనర్స్ భవన మొదటి అంతస్తు నిర్మాణ నిధికి తన వంతుగా రూ. 10,116 అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య లకు అందజేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా దేవరకొండ పెన్షనర్స్ సంఘం భాద్యులు మా సభ్యుల అవసరాలు తెలుసుకొని అడిగి పనులుచేస్తూన్నారు. మాకు చాలా సంతోషం కలిగిస్తున్నారు. బాద్యులందరి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, జంపాల యాదగిరి, అప్పం వీరయ్య,అలంపల్లి శ్రీనివాసులు, ప్రభాకర్, గుమ్మడివెల్లి కోటయ్య సవ్వాది పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి మండల యూత్ అధ్యక్షునిగా పల్స శ్రీనివాస్ గౌడ్



**జయభేరి, నేరడు గోమ్ము :**

నేరడు గోమ్ము మండలం కేతపల్లి గ్రామం చెందిన పల్సశ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం నేరడు గొమ్ము మండలం యూత్ అధ్యక్షునిగా పల్సా శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు మండలంలో ఉన్నటువంటి బీసీ యువతను చైతన్య పరుస్తూ బీసీ ఉద్యమాలలో పనిచేస్తానని గ్రామ గ్రామాన కమిటీల నిర్మాణం 42 శాతం రిజర్వేషన్ తదుపరి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు చేరువై సేవలందిస్తానని తెలిపారు.

## బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు కి వస్కులసుధాకర్ సన్మానం

**జయభేరి, దేవరకొండ :**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన నూతన బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని దేవరకొండ మునిసిపల్ శాఖ అధ్యక్షులు వస్కులసుధాకర్ వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అధికార దుర్వినియోగం చేస్తున్న పంచాయితీ సెక్రెటరీపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

- ఎంపీడీఓకి పిర్యాదు చేసిన జనసేన నాయకుడు అర్జిల్లి

**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం ముత్యాలంపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని స్థానిక జనసేన నాయకుడు అర్జిల్లి అప్పలరాజు మండల ఎంపీడీఓ రమేష్ నాయుడుకి ఫిర్యాదు అందజేశారు. ముత్యాలమ్మ పాలెం పంచాయతీలో సమ్మింగిపాలెం, జాలారిపేట, ముత్యాలమ్మ పాలెం,దెబ్బపాలెం గ్రామాల్లో ప్రభుత్వం నుండి ఏ విధమైన పథకాలు వచ్చిన వాటి సమాచారం కొరకు మరియు స్థానిక ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న,కొత్తగా కరెంటు మీటరులు,ఇంటి పన్నులు అలాగే పాత ఇంటి పన్నులు కట్టాలన్న,ఏదైనా కేసులు నిమిత్తం కోసం జామిన్ కోసం సాల్వేషన్ లు గ్రామ సచివాలయంకి వెళ్లి పంచాయతీ సెక్రెటరీ రజిని సంప్రదించిన ఆమె ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరిస్తున్నారని జనసేన నాయకుడు అర్జిల్లి అప్పలరాజు ఫిర్యాదులో ఆరోపించారు. గ్రామాలలో డ్రైనేజీ సమస్య కానీ మంచినీటి సమస్య ఉన్నాయని ప్రజలు చెపితే వారి పట్ల కూడా దురుసుగా ప్రవర్తించి బెదిరిస్తున్నారని పంచాయతీలో అన్ని పనులుకు స్థానిక రాజకీయ నాయుకుల అంగీకారం తెచ్చుకోవాలని హుకం జారీచేస్తూ ఉండడంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీగా ఉండి ప్రజలకు ఎటువంటి సమస్యలకు పరిష్కరించకపోవడంతో బాధితులు పరవాడ ఎంపీడీవో రమేష్ నాయుడుకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీఓ స్పందిస్తూ ప్రభుత్వ అధికారులుగా ఉండి ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తున్న వారిపై ఎటువంటి చర్యలుకు అయ్యిన ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమస్యలు త్వరగా పరిస్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రమేష్ కుమార్ హామీ ఇవ్వడం జరిగిందని ముత్యాలమ్మపాలెం జనసేన నాయకుడు అర్జిల్లి అప్పలరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.




# ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే మడకం రామకృష్ణ మరణించాడు

- ఇసుక లారీ ఢీ కొట్టి మరణించిన మడకం రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి
- స్థానిక అధికారులు ఇసుక లారీల అతివేగాన్ని నివారించాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**జయభేరి, చర్ల, జూన్ 14 :**



చర్ల మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామాల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తేగడ గ్రామానికి చెందిన విద్యావంతులు కొప్పుల రాజా బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది. ముందుగా కొండా చరణ్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. బహుజన సమాజ్ పార్టీలోకి కొప్పుల రాజా రావడం బహుజన చైతన్యానికి నిదర్శనం అని ఇది ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఆయనకు ఆయన కుటుంబానికి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. చర్ల మండలం లో సుబ్బంపేట గ్రామంలో ఇసుక లారీ ఢీకొని మడకం రామకృష్ణ అనే వ్యక్తి మరణించారని ఇది ఎంతో బాధాకరమని రామకృష్ణ కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలుపుతుందని అన్నారు. మడకం రామకృష్ణ మరణం కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఆరోపించారు. ఇసుక లారీల అతివేగాన్ని నియంత్రించకపోవడం కచ్చితంగా ప్రభుత్వం తప్పేనని కాబట్టి మడకం రామకృష్ణ మరణానికి నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన రహదారిపై లారీల నిలుపుదలను నివారించాలని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ పార్టీ నాయకులు కొప్పుల రాంబాబు, ఎస్ కే జహీరుద్దీన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్

- రామావత్ రమేష్ నాయక్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ మండలం లో ఉన్న ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయిందనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిన్న సాయంత్రం పెట్టిన చికెన్ తినడం తోటి వారికి ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు తెలిపారు నిన్న రాత్రి నుండి వారికి వాంతులు విరోచనాలు అయితున్న వారిని ఆసుపత్రికి తరలించకుండా ఉదయం 10 గంటలకు పరిస్థితి చేయి దాటడం తోటి వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల ఎంత ఆజాగ్రత్తగా ఉన్నదో దీన్నిబట్టి మనకు తెలుస్తా ఉన్నది విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై స్పందించాలని గత సంవత్సరం సుమారు 50 మంది విద్యార్థులు చనిపోయిన పట్టించుకోని ప్రభుత్వం ఇకనైనా మేలుకొని విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి నాణ్యతలేని చికెన్ తినడం వలన విద్యార్థులు అవస్థత గురయ్యారు ప్రభుత్వం నాణ్యత కలిగినటువంటి కూరగాయలు పండ్లు సరఫరా చేసే పరిస్థితిలో లేదా చేతకాదా ప్రభుత్వ సొమ్మును మీరు హెలికాప్టర్లో తిరుగుతూ మీ జల్సాల కోసం వాడే డబ్బులను విద్యార్థుల బాగు కోసం ఖర్చు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మకం చంద్రమౌళి (సీఎం) బాబా, గణేష్, రవి తదితరులు ఉన్నారు.

# DTWO ను తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలి వేముల రాజు

**జయభేరి, దేవరకొండ :**



జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (DTWO) తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని బి ఆర్ ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం అస్వస్థతకు గురై దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంఘటన జరిగిన ఇప్పుడు వరకు కూడా గిరిజన సంక్షేమ అధికారి కనీసం ఆసుపత్రి వైపు చూడకపోవడంలో అంతర్యేమిటి అని ప్రశ్నించారు.

జిల్లా స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడంతో ఇలాంటి సంఘటన జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఆశ్రమ పాఠశాలలో వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముదిగొండ ఆశ్రమ పాఠశాల సంఘటనకు సంబంధించిన బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నేడు నల్లగొండలో రాజకీయ చైతన్య సదస్సు సన్నాహక సమావేశం

**జయభేరి, చింతపల్లి :**

నేడు నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యాలయం రామగిరి నల్గొండలో ఉదయం 10 గంటలకు రాజకీయ చైతన్య సదస్సు సనహక సమావేశం అని చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు ఆంజనేయులు తెలియజేసినారు. ఈ సమావేశముకు ప్రతి ఒక్క ఆర్యవైశ్య సభ్యులు హాజరు కాగలరని కోరుచున్నాను అని తెలియజేసినారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోవు రోజులలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్యులకు అన్ని పార్టీలు పాతనీద్యం ఇవ్వాలని కోరుకుంటూ ఒక రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించడం జరుగుతుంది దానికి సన్నహాహకంగా తేలుకుంట్ల చంద్రశేఖర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి జిల్లాలోని ప్రతి మండల సంఘ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు మాజీ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రస్తుత రాజకీయ ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు సింగిల్ విండో డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ జడ్పిటిసిలు మాజీ వార్డ్ మెంబర్లు మరియు ముఖ్య నాయకులు అందరూ తప్పకుండా హాజరు కాగలరని కోరుచున్నాను అని ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## శ్రీ పెద్దమ్మతల్లి లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**జయభేరి, డిండి :**

డిండి మండలంలోని టీ గౌరారం గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి 25,000రూ,, అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు విరాళం అందించిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు,PACS చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అడగగానే మంచి మనసుతో స్పందించి మా ఊరి పెద్దమ్మతల్లి లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన నరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారిపై వారి కుటుంబ సభ్యులపైన మా గ్రామ దేవతలు పెద్దమ్మతల్లి లింగమయ్య స్వాముల వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను,ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

